



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్

ప్రశాంతంగా పండుగలు జరుపుకోవాలి

● భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్

ముథోల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ కలసిమెలసి ఉంటూ శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకుంటూ మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలని భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన ముథోల్‌లోని జీఎం ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పొలాల, వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రతి మండపాల్లో నిర్వాహకులు పోలీసులు నిర్ణయించిన నియమాలను ఖచ్చితంగా పాటించాలని కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులు నిమజ్జనం రోజు ఎలాంటిం అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజే సౌండ్‌లను పెట్టుకోవద్దని, ఎలాంటి గొడవలకు తావు లేకుండా శోభాయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. పోలీసులు గణేష్ మండపాల నిర్వాహకులకు అందుబాటులో ఉంటామన్నారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అందరూ కలసిమెలసి ఈ పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకుందామని పేర్కొన్నారు.

ఫేస్ టు ఫేస్



ఇందిరమ్మ ఇళ్లు వేగవంతం

● బి.శివకుమార్, ఎంపీడీవో, ముథోల్

ప్ర:మండలంలో మొదటి విడతలో ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి...?

జ:ముథోల్ మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు గాను మొదటి విడతలో 489 ఇళ్లు మంజూరయ్యాయి. సంబంధిత లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు వచ్చాయి.

ప్ర: ఇది వరకు మండలంలో ఎన్ని ఇళ్లకు మార్కౌట్ ఇచ్చారు. ఎన్ని ఇళ్లు బేస్మెంట్ వరకు పూర్తయ్యాయి. ఎంత మందికి పేమెంట్ కోసం అప్రూవల్ పంపారు...?

జ: ఇదివరకు మండలంలో 278 ఇందిరమ్మ ఇళ్లకు మార్కౌట్ ఇవ్వడం జరిగింది. అందులో 115 ఇళ్లు బేస్మెంట్ లెవెల్ అయ్యాయి. ఇందులో 91 మంది లబ్ధిదారులకు బేస్మెంట్‌కు సంబంధించిన బిల్లుల గురించి ఏఈఈ, డీఈఈ, పీడీ, కలెక్టర్లు అప్రూవల్ అయ్యాయి. లబ్ధిదారులకు సైతం డబ్బులు అందుతున్నాయి.

ప్ర: కొందరు లబ్ధిదారులకు తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో అకౌంట్ ఉండడం వల్ల బిల్లులు లేట్ అవుతున్నాయన్న వాదన వినిపిస్తుంది కదా...?

జ: తెలంగాణ బ్యాంక్ అకౌంట్ ఉన్న కొందరి లబ్ధిదారులకు బిల్లులు లేట్ అవుతున్న మాట వాస్తవమే. ఆధార్ కార్డు లింక్ ఉన్న ఆ అకౌంట్‌లో ఆధార్ బేసిడ్ పేమెంట్ చేయడం జరుగుతుంది. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. మరికొంత మంది లబ్ధిదారులు మార్కౌట్ కొరకై సమయం అడిగారు. అవి కూడా త్వరితగతిన మార్కౌట్ చేయడం జరుగుతుంది.

● ఆంధ్రజ్యోతి, ముథోల్

ఉత్సవ కమిటీలు... జర జాగ్రత్త

మండపాల నిర్మాణంలో జాగ్రత్త చర్యలివే ..

- మండపాల నిర్మాణాన్ని మండలిసభ్యులు విశాల ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవాలి
- తడికెలు, గుడ్డలకు బదులుగా అస్‌బెస్టాస్ రేకులతో ఏర్పాటు చేసుకోవడం ప్రయోజనకరం. వీటి మూలంగా అగ్ని ప్రమాదాల తీవ్రత తగ్గుతుంది. వర్షానికి విగ్రహాలు తడుకుండా ఉంటాయి. నిర్వాహణ వ్యవస్థ మెరుగ్గా ఉంటుంది.
- రద్దీ అధికంగా ఉండే మండపాల వద్ద కాలనీవాసులు, భక్తులు దర్శించుకొని వెళ్లేలా విశాలంగా బారులు ఉండాలి
- విద్యుత్ అవసరాల కోసం వినియోగించే పరికరాలు,తీగలు ఇతరత్రా వస్తువులన్నీ ఐఎస్ఐ మార్కు కలిగిన వాటినే వినియోగించాలి. అతుకులు లేకుండా చర్యలు తీసుకోవాలి
- దర్శనానికి వచ్చే భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేసి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలి

విగ్రహాల తరలింపులో తస్మాత్ జాగ్రత్త

- వినాయక విగ్రహాల తరలింపు మార్గాల్లో విద్యుత్ తీగలను పరిశీలిస్తూ ముందుకు వెళ్లాలి
- వినాయక విగ్రహాలను దింపేటపుడు, మండపాల్లోకి తీసుకవెళ్లేటపుడు జాగ్రత్త చర్యలు పాటించాలి.
- తరలింపు మార్గంతో పాటు, మండపాల వద్ద విద్యుత్ తీగల పరిస్థితిని గమనించి జాగ్రత్తగా వ్యవహరించాలి
- విగ్రహం బరువు అధికంగా ఉంటే క్రేన్ సహాయంతో కిందికి దించాలి
- విగ్రహాలను తీసుకవచ్చే సమయంతో పాటు నిమజ్జనానికి తరలించే సమయంలో బాలలు వెంట ఉండకుండా చూసుకోవాలి
- మండపాల్లో విద్యుత్ ప్రమాదాలకు తావు లేకుండా వైర్లను బిగించుకోవాలి.
- మండపాల సమీపంలో టపాసులను పేల్చడం చేయరాదు. పెట్రోల్, కిరోసిన్, గ్యాస్ సిలెండర్లను మండపాల వద్ద ఉంచరాదు.
- మండపాల వద్ద సరిపడ ఇసుక, నీరు, అగ్ని నిరోధక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలి
- మండపాల నిర్వాహకులు అత్యవసర సేవల నిమిత్తం 100,101,108 నెంబర్లను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలి.
- పోలీసు, అగ్నిమాపక, విద్యుత్, వైద్యాధికారి సెల్ నెంబర్లను ఉంచుకోవాలి



వినాయక విగ్రహాలు

భైంసా, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి వేడుకలకు ఉత్సవ కమిటీలు సిద్ధమవుతున్నాయి. జిల్లాలో గత సంవత్సరం సుమారు 2,700 వేల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ యే డాది ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. వినాయక చవితి వేడుకల్లో అజాగ్రత్తగా ఉంటే అడుగడుగునా ప్రమాదాలు పొంచి ఉంటాయి. మూడురోజుల క్రితం హైదరాబాద్‌లో కృష్ణాష్టమి వేడుకల్లో శోభయాత్ర రథానికి తీగలు తగిలి ఐదుగురుప్రాణాలు కోల్పోయారు. మంగళవారం హైదరాబాద్‌లోని పాతబస్తీ బండ్లగూడలో వినాయక విగ్రహం తరలిస్తుండగా విద్యుదాఘాతంతో ఇద్దరు మృతిచెందారు. కామారెడ్డి జిల్లాలోని పల్వంచ మండలం అరేపల్లి స్టేజీ వద్ద వినాయక విగ్రహం తీసుకవస్తుండగా విద్యుత్ తీగలు తగిలి యువకుడొకరు దుర్మరణం పాలయ్యాడు.

- విగ్రహాల తరలింపు.. మంటపాల ఏర్పాటులో ఏమరపాటు వద్దు
- ఆందోళన కలిగిస్తున్న వరుస ప్రమాద ఘటనలు
- విద్యుత్ కనెక్షన్ల విషయంలో అప్రమత్తత అవసరం



వినాయక మండపం

నిబంధనలు పాటించాలి

● గోపినాథ్, సీఐ, భైంసాటౌన్



వినాయక మండలిల సభ్యులు వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన ప్రక్రియలో పోలీసు శాఖ నియమ,నిబంధనలను పాటించాలి. పోలీసు స్టేషన్‌లో ఉత్సవ కమిటీతలు పూర్తి వివరాలతో నమోదు చేసుకోవాలి. నిర్వాహకులు, ప్రతినిధులు, ప్రధాన సభ్యులు వివరాలను పోలీసు స్టేషన్‌లో అందించాలి. విగ్రహాల పర్యవేక్షణ కోసం గాను పట్టణాన్ని సెక్టార్లుగా విభజించి బందోబస్తు ఏర్పాట్లను చేపడుతాం. పర్వదిన వేడుకలు ప్రశాంత వాతవరణంలో జరిపేందుకు అన్ని వర్గాల ప్రజలు శాంతి,సంయమనాలతో వ్యవహరించి పోలీసు శాఖకు సహకరించాలి.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి : ఎస్పీ జానకీ

నిర్మల్ రూరల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అనుమతి కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎస్పీ డా.జానకి షర్మిల అన్నారు. జిల్లా పోలీసు అధికారులతో బుధవారం జూమ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని పోలీస్ స్టేషన్‌ల పని తీరును మరింత సమర్థవంతంగా చేయడం, ప్రజలకు త్వరిత న్యాయం అందించేందుకు తీసకోవాల్సిన చర్యలపై కీలక అంశాలపై చర్చించి కొన్ని సూచనలు చేసినట్లు తెలిపారు. సమావేశంలో పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, ముఖ్యంగా పోక్సో కేసుల్లో వీలైనంత త్వరగా కోర్టుల్లో చార్జ్‌షీట్ దాఖలు చేయాలని, ప్రజావాణి, సీసీసీ పిటిషన్లను త్వరగా పరిష్కరించాలన్నారు. సమావేశంలో భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, ఏఎస్పీ రాజేష్ మీనా , ఇన్స్‌పెక్టర్లు, ఎస్‌హెచ్‌వోలున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ జానకి షర్మిల



శోభాయాత్ర మార్గాన్ని పరిశీలిస్తున్న అధికారులు

సమస్యాత్మక ప్రాంతాల పరిశీలన

భైంసా, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): సమస్యాత్మకంగా పేరొందిన భైంసా పట్టణ పరిధిలో వినాయకచవితి వేడుకలను ప్రశాంత వాతావరణంలో సజావుగా చేపట్టేందుకుగాను అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. బుధవారం సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ అవినాష్ కుమార్‌లు వినాయక విగ్రహాల శోభయాత్ర కొనసాగే మార్గాన్ని పరిశీలించారు. ఏయే మార్గాల మీదుగా శోభయాత్ర కొనసాగుతుంది, అక్కడి మార్గాల్లోని ప్రస్తుత పరిస్థితులను క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు.ఇక సమస్యాత్మక ప్రాంతమైన పంజేషా చౌక్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో పర్యటించి అక్కడి పరిస్థితులను పర్యవేక్షించారు. ఇద్దరు యువ ఉన్నతాధికారులు వినాయక చవితి వేడుకల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. మంగళవారం రాత్రి ఏఎస్పీ అవినాష్ కుమార్, టౌన్ సీఐ గోపినాథ్‌లు సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయంలో హిందు ఉత్సవ సమితి శ్రేణులతో సమావేశం నిర్వహించి వేడుకల నిర్వాహణ ప్రక్రియ సలహాలు,సూచనలు స్వీకరించారు. పలు అంశాలపై దిశ, నిర్దేశం చేశారు. గురువారం ఉదయం సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ మున్సిపల్ కార్యాలయంలో వేడుకల నిర్వాహణకు సంబంధించి శాంతి కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. వీరి ద్దరి వెంట టౌన్ సీఐ గోపినాథ్, మున్సిపల్ కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు ఉన్నారు.

ప్రాణం తీసిన పబ్జీ

● ఆడ వద్దన్నందుకు విద్యార్థి బలవన్మరణం



ఆత్మహత్యకు పాల్పడ్డ విద్యార్థి బేతి రిశేంద్ర

భైంసా, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కేంద్రమైన భైంసాలోని ఆనంద్‌నగర్ కాలనీ పరిధిలో ఓ విద్యార్థి బుధవారం పబ్జీ గేమ్‌కు బానిసై ప్రాణం తీసుకున్న విషాద ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌లోని మౌళాలి ప్రాంతానికి చెందిన బేతి సంతోష్, సాయిప్రద దంపతులు కొంతకాలంగా భైంసాలోని ఆనంద్‌నగర్ కాలనీ పరిధిలో నివాసముంటూ వ్యాపారం నిర్వహిస్తున్నారు. వీరి ఏకైక కుమారుడైన బేతి రీశేంద్ర హైదరాబాద్‌లోని భాష్యం స్కూల్‌లో తొమ్మిదోతరగతి పూర్తిచేసుకున్నాడు. అయితే బేతి రిశేంద్ర వేసవి కాలం నుంచి అధిక సమయం పబ్జీగేమ్ ఆడటంలో పరిమితమయ్యాడు, ఇదే క్రమంలో చదువుపై నిర్లక్ష్యం చేసి పదోతరగతి కోసం పాఠశాలకు వెళ్లకుండా ఇక్కడే ఉండిపోయాడు. తల్లిదండ్రులు ఎన్ని విధాలుగా చెప్పినా చదువుపై ధ్యాసపెట్టకుండా సమయమంతా పబ్జీ ఆట ఆడటంలోనే గడిపేస్తున్నాడు. రెండు ,మూడు రోజుల నుంచి కుమారుడికి తల్లితండ్రులు పబ్జీ గేమ్ ఆడకుండా నియంత్రించినట్లుగా తెలిసింది. దీంతో మనస్తాపానికి గురైన సదరు విద్యార్థి బుధవారం సాయంత్రం వేళలో ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భైంసా పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇక్కడి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

యూరియా నిల్వచేస్తే చర్యలు

● కలెక్టర్ అభిలాష అభినవ్

● దుకాణాల ఆకస్మిక తనిఖీ

సోన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ కింద అందిస్తున్న యూరియా సరిహద్దు రాష్ట్రాలకు అక్రమంగా తరలించకుండా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా బుధవారం సోన్ మండల కేంద్రంలోని ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ఉన్న యూరియా నిల్వలపై జిల్లా ఎస్పీ జానకి షర్మిల, జిలా కలెక్టర్ అభిలాష అభినవ్‌లు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ అంజి ప్రసాద్, ఆర్డీవో రత్న కళ్యాణి, తహసీల్దార్ మల్లేష్ రెడ్డి, సీఐ గోవర్ధన్ రెడ్డి, ఎస్సై గోపి, ఏవో వినోద్ కుమార్, సంబంధిత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పుష్కరఘాట్ పరిశీలన..

భారీవర్షాలతో సోన్ గోదావరి పుష్కర ఘాట్‌ల వద్ద వరద ప్రవాహాన్ని బుధవారం కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పరిశీలించారు.



తనిఖీ నిర్వహిస్తున్న కలెక్టర్, ఎస్పీ

సోదరభావంతో నిర్వహించుకోవాలి

నిర్మల్‌రూరల్ : జిల్లాలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సోదరభావంతో నిర్వహించుకోవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన గణే ష్ ఉత్సవాలపై పీస్ కమిటీ సమావేశంలో ఎస్పీ జానకిషర్మిలతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహణపై హిం దూ, ముస్లిం ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గణే ష్ ఉత్సవాలు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలవాలని, ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా జరుపుకోవాలని కోరారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ పట్టణాల్లో రూట్‌ల వారీగా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు అమర్చాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ పట్టణాల్లో నిమజ్జన ప్రాంతాలను అధికారులు ముందుగానే పరిశీలించాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీ, వైద్య, ఆరోగ్య, విద్యుత్ తదితర విభాగాలు పరస్పర సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల విషయంలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడతారని తెలిపారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక బందోబస్తు ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్సవాల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఉత్సవాలు మరింత సాఫీగా జరిగేలా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ అవినాష్ కుమార్, రాజేష్ మీనా, భైంసా సబ్‌కలెక్టర్ సాంకేత్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ అనంత్ రావు పటేల్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

నిబంధనలకు విరుద్ధంగా

మెడికల్ ఏజెన్సీలు నిర్వహిస్తే చర్యలు

● జిల్లా ఔషధ నియంత్రణ అధికారి ఎం.శ్యాంసుందర్

నిర్మల్ రూరల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ ఏజెన్సీలను నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని జిల్లా ఔషధ నియంత్రణ అధికారి ఎం. శ్యాంసుందర్ అన్నారు. జిల్లాలోని పలు మెడికల్ ఏజెన్సీలలో మూడురోజులుగా విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... డ్రగ్స్ కాస్మోటిక్ చట్టం 1940 ప్రకారం నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, మందుల కొనుగోలు, అమ్మకాల వివరాలను పొందుపరచాలన్నారు. మందులను డ్రగ్స్ లైసెన్స్ పొందిన వారికి మాత్రమే విక్రయించాలని, ఆర్ఎంపీ, పీఎంపీ, ఏ ఇతర వ్యక్తులకు విక్రయించకూడదన్నారు.



మందుల వివరాలు పరిశీలిస్తున్న అధికారి

పలు చోట్ల వర్షం



భారీగా వరద రాకతో నిండుగా కనిపిస్తున్న సదర్మాట్

● కుంటాలలో అత్యధికంగా 20.6 మిల్లీమీటర్ల వర్షపాతం

● మూడుప్రాజెక్టులకు కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

● జిల్లా వ్యాప్తంగా 5.2 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం

ఖానాపూర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు పలుచోట్ల వర్షం కురిసింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు జిల్లా వ్యాప్తంగా బుధవారం 5.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో జిల్లాలోని మూడుప్రాజెక్టుల్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుల్లోకి చేరుతున్న వరద నీటితో క్రమేపి ప్రాజెక్టు నీటిమట్టం పెరుగుతోంది. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 4.699 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 3.499 టీఎంసీల నీరు నిల్వఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి 3,171 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో రూపంలో వచ్చి చేరుతుందని అధికారులు చెబుతున్నారు. జిల్లాలోని గడ్డెన్నవాగు ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 1.83 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 1.772 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 1,127 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో రూపంలో వచ్చి చేరుతుందని అధికారులు చెబుతున్నారు. స్వర్ణ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 1.037 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 0.837 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి 686 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో రూపంలో వచ్చి చేరుతుందని అధికారులు చెబుతున్నారు. కుంటాల మండలంలో అత్యధికంగా 20.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. ఎగువన ఎస్సారెస్పీ గేట్లు ఎత్తడంతో సదర్మాట్ ఆనకట్ట వద్ద గోదావరి నదిలో వరద నీరు భారీగా వస్తోంది. గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో ఖానాపూర్ మండలంలోని బాధనకుర్తి వంతెన వద్ద ఖానాపూర్ పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నారు. గోదావరి నది వైపు ఎవరు వెళ్లవద్దని హెచ్చరిస్తున్నారు.

గడ్డెన్నవాగు ప్రాజెక్టు వరద గేటు ఎత్తివేత

భైంసా, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతంలో కురుస్తున్న సాధారణ వర్షాల మూలంగా గడ్డెన్నవాగు ప్రాజెక్టులోకి బుధవారం 1127 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. ఈ క్రమంలో ప్రాజెక్టు నీటి మట్టం 358.4 మీటర్ల నుంచి క్రమ క్రమంగా పెరుగుతూ 358.6 మీటర్లకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 358.7 మీటర్లు ఉండగా ప్రస్తుత నీటి మట్టం 358.6 మీటర్లుగా ఉంది. దీంతో ప్రాజెక్టు అధికారులు వరద గేట్ ఎత్తివేసి దిగువన ఉన్న సుద్దవాగులోకి 1127 క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేశారు.



గడ్డెన్నవాగు ప్రాజెక్టు వరద గేటు నుంచి నీటి విడుదల

రాజీవ్‌గాంధీతోనే సాంకేతిక విప్లవం

● కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి
● జిల్లావ్యాప్తంగా రాజీవ్ గాంధీ జయంతి


ఉట్నూర్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మావల, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీతోనే దేశంలో సాంకేతిక విప్లవానికి పునాది పడిందని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మావల మండల కేంద్రంలోని ఆయన నివాసంలో రాజీవ్ గాంధీ జయంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని రాజీవ్‌ంధీ పరితపించారన్నారు కార్యక్రమంలో మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు మరసుకోలా గౌతమ్, కౌన్సిలర్ మురుతూజా, మాజీ టౌన్ అధ్యక్షులు వసీం, సీనియర్ నాయకులు ఎస్‌కే అలీమ్, కొరటి ప్రభాకర్, ఎండీ అఫ్సర్, ముత్యాల మహేందర్, ప్రజ్ఞశీల్, షేక్ రహీమ్, అఫ్సర్ ఖాన్, మన్సూర్ రెండ్ల రాజన్న, దినేష్ అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్ : మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, అదే విధంగా మండల కేంద్రంతో పాటు హస్నాపూర్‌లో పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు లింగంపల్లి చంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్‌ఇక్బాల్‌ల ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిరుదల లాజర్ రాజేశ్వర్ ఫహీం, జగదీశ్ జాదవ్, అచ్చం దేవనంద్, గేడం మారుతి, కొల్లూరిస్వామి, కలీం, మహిళ నాయకురాలు రాధాబాయి, రాపల్లి భాస్కర్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని హస్నాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ షేక్‌జావిద్, మాజీ బ్లాక్ అధ్యక్షుడు మదన్ రావు, అశోక్, కొడప బాపురావ్, గ్రామ అధ్యక్షుడు జావిద్, పృథ్వీరాజ్, కిరణ్, రాందాస్, సతీష్, విష్ణు, అయ్యూబ్, దస్తగిరి, అఖిల్, షాదుల్లా, పాల్గొన్నారు.

నేరడిగొండ : దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జీవితం యువతకు ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంత్ రావు, మాజీ సర్పంచ్ ఆడే జనార్ధన్, మాజీ సర్పంచ్ ఆత్రం నాగేష్, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, సతీష్ నాయక్, బోలశెట్టి రాములు, పాల శంకర్, గంధం నవీన్, కపిల్ జాదవ్, భీమ్ రావు, ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్, ఆత్మ డైరెక్టర్ సింగారపు స్వామి, యండి సద్దాం, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఇంద్రవెల్లిలో నివాళులర్పిస్తున్న చైర్మన్ ముఖడే ఉత్తం

ఇంద్రవెల్లి : ప్రధాన మంత్రిగా రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖడే ఉత్తం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డు కార్యాలయం ఆవరణలో రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీర్జా యాకూబ్ బేగ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గాయక్ వాడ్ దిలిప్, పట్టణ అధ్యక్షులు ఎండీ జహార్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ మసుద్, సోమోరే నాగోరావు, పడ్ వరుణ్ పటేల్, జెల్పట్ మారుతి పాల్గొన్నారు.

మద్యం టెండర్లకు వేళాయే..

(5వ పేజీ తరువాయి...)

ముందస్తుగా నోటిఫికేషన్‌ను జారీ చేయడంతో భారీగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు అవకాశం ఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

రిజర్వేషన్లు యధావిధి..

గతంలో మాదిరిగానే మద్యం షాపుల రిజర్వేషన్లను యధావిధిగా కొనసాగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జిల్లాలో మొత్తం 40 మద్యం షాపులు ఉండగా.. ఇందులో ఉట్నూర్ స్టేషన్ పరిధిలోని 9 మద్యం దుకాణాలు ఉన్నాయి. వీటిని పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలోనే ఏర్పాటు చేస్తారు. ఈ మద్యం దుకాణాలకు గిరిజనులు(ఎస్టీలు) మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. మిగితా 31 దుకాణాలను రిజర్వేషన్‌ల పద్ధతిలో కేటాయిస్తారు. గౌడ కులస్తులకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం, రిజర్వేషన్లను కల్పిస్తారు. దీని ప్రకారమే మైదాన ప్రాంతంలోని వైన్స్ మద్యం దుకాణాలను కేటాయించి లక్కీ డ్రా నిర్వహిస్తారు. అయితే రిజర్వేషన్ల దుకాణాలపై బినామీలు కన్నేసి దక్కించుకుంటున్నారు. చాలా చోట్ల లక్షల రూపాయలు ముట్టచెప్పి లిక్కర్ దుకాణాలను బినామీలే లాగేసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

వాగు దాటించిన యువకులు


వాగు దాటిస్తున్న యువకులు

భీంపూర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ నుంచి కరంజి (టీ) వైపుగా మంగళవారం రాత్రి బస్సు వస్తున్న క్రమంలో అంతర్గవ్ వద్ద వాగు నిండుగా ప్రవహిస్తుంది. దానితో డ్రైవర్ బస్సును అక్కడే ఆపివేయాల్సి వచ్చింది. అయితే అక్కడి నుంచి వాగు దాటి కరంజి, గోముత్రి వెళ్లాల్సిన ప్రయాణికులు అయోమయంలో పడిపోయారు. అక్కడ ఉన్న యువకులు విశాల్, కార్తీక్, కిరణ్, అజయ్ తదితరులు తాళ్ళతో సహాయంతో 70 మంది ప్రయాణికుల్ని మెల్లగా వాగు దాటించారు. ఆ తర్వాత ఈ యువకులే సొంత డబ్బులతో వాహనం మాట్లాడి ప్రయాణికులను సురక్షితంగా గ్రామాలకు చేర్చారు. దీంతో కరంజి, గోముత్రి, అంతర్గవ్ గ్రామాల ప్రజలు అభినందించారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

ఇంద్రవెల్లి ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక జడ్పీఎస్ఎస్ పాఠశాలలో బుధవారం మండల్ లెవల్‌లో జరిగిన ఉల్లాస్ రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ఇచ్చే విందులో పాల్గొని వచ్చిన గౌరాపూర్ పాఠశాల ఉపాధ్యాయుడు తోడసం కైలాస్‌ను మండల ఎంఈవో రాథోడ్ మానుకుమార్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంమోహన్ రావు, ఉపాధ్యాయులు సుధాకర్, గోవింద్, కిరణ్, సుభాష్,జీవన్,సురేష్,రవీందర్,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

ఇంద్రవెల్లి,, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): పీఆర్టియు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో జరగనున్న సిపిఎస్‌ను రద్దు చేయాలని మహాధర్నా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం మండల కేంద్రంలోని స్థానిక జడ్పీఎస్ఎస్ పాఠశాల ఆవరణలో ఎంఈవో రాథోడ్ మానుకుమార్ సమక్షంలో మహా ధర్నా పోస్టర్‌ను పిఆర్టియు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఆర్టియు మండల అధ్యక్షులు పవార్ ఆంభాజీ మాట్లాడుతూ జీవితాంతం ఉద్యోగులుగా ప్రజాసేవ చేసిన ఉపాధ్యాయుల, ఉద్యోగుల జీవితాలను కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌కు అంధకారం చేస్తుందని అన్నారు. షేర్ మార్కెట్ ఒడిదుడుకుల మధ్య రిటైర్‌మెంట్ తర్వాత వారి జీవితం రోడ్డునపడే పరిస్థితి రావచ్చని ఆవేదన వ్యక్తం చేస్తూ సిపిఎస్‌ను రద్దుచేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు మండల గౌరవాధ్యక్షులు రాథోడ్ ప్రేంసింగ్ నాయక్, పీఆర్టీయు మండల సహాయ కార్యదర్శి కరాడే మారుతి, ఉపాధ్యాయులు రాంమోహన్ రావు, రాథోడ్ అనిల్, తోడసం కైలాస్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్‌మేయిల్ చేస్తున్న వ్యక్తి అరెస్టు

నేరడిగొండ ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఫొటోలు, వీడియోలు తీసి బ్లాక్ మేయిల్ చేస్తున్న వ్యక్తి శేఖర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇచ్చోడ సీఐ రాజు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గత రెండు సంవత్సరాల క్రితం ఫిర్యాదురాలు ఖానాపూర్ వద్ద గల గంగా నదికి వెళ్ళినప్పుడు ఫిర్యాదురాలు బంధువు అయినా శేఖర్ తన సెల్ ఫోన్‌లో బాధితురాలు వీడియోలు తీసి బాధితురాలు భర్త స్నేహితునికి వీడియోలు వాట్సప్‌లో పంపి బాధితురాలి పరువు తీయగా నిందితుడు శేఖర్‌ను బుధవారం రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఇచ్చోడ సిఐ రాజు తెలిపారు. ఇందులో ఎస్ఐ ఇమ్రాన్ పోలీసులు ఉన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగరాలి : ఆడే గజేందర్

నేరడిగొండ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తేజాపూర్ గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకుడు శ్రీనివాస్‌కు ఆడే గజేందర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీలో కార్యకర్తలకు పట్టించుకొనే నాయకుడే లేడని, ఎన్నికల్లో తప్ప వారు ఎప్పుడూ కనిపించరని ఆయన పేర్కొన్నారు. బీజేపీతో ఒరుగేదేమి లేదని అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రతి కార్యకర్తల కంటికి రెప్పల కాపాడుకుంటూ ముందుకు వెళ్తున్న ఆడే గజేందర్ తీరు, వారు యువకులకు ప్రోత్సహిస్తున్న తీరు చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఖచ్చితంగా సముచిత స్థానం కల్పిస్తామని, అందరూ కలిసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, యండి సద్దాం, ఆత్మ డైరెక్టర్ సింగారపు స్వామి, రాజేశ్వర్, మౌలానా, అజీమ్, రాంరెడ్డి, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవలు చేయడం అభినందనీయం : ఎస్సై

బోథ్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): తల్లి పేరుతో స్వచ్ఛంద సేవ చేయడం ఎంతో అభినందనీయమని కన్నతల్లిని మర్చిపోయి ఈ రోజుల్లో చనిపోయిన తల్లి పేరును ప్రజల్లో ఉంచాలన్న దృకంధంతో మాసం వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ అనిల్ చేపట్టిన కార్యక్రమం ఇతరులకు ఆదర్శవంతంగా ఉందని స్థానిక ఎస్సై శ్రీ సాయి పేర్కొన్నారు మాసం లక్ష్మి వర్ధంతి సందర్భంగా సొసైటీ చైర్మన్ ఒక వంద ఏవీ మందికి నోటు పుస్తకాలను అందించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తల్లి పేరుతో చేపట్టిన కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం గొపం విషయం అన్నారు ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ ఐదవ తరగతిలో విద్యార్థులు నవోదయ ఆదర్శ గురుకుల పాఠశాలలో సీట్లు సంపాదిస్తే వెయ్యి రూపాయల చొపుఁన ప్రోత్సాహక బహుమతి అందిస్తామన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రజిత ఉపాధ్యాయులు బైరి సతీష్ కుమార్ నవ్య శ్రీ అనసూయ సవిత మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు రాజశేఖర చౌహాన్ గజ్జు వినీల్ తదితరులు ఉన్నారు.

ప్లాస్టిక్‌తో అనర్థాలు

బోథ్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి సోకి ఎంతోమంది ఏటా మృత్యువాత పడుతున్నారని ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ముక్కు వాటిల్లుతుందన్నారు. ప్లాస్టిక్ కప్పులను గాని ఇస్తారుగా వినియోగించిన అనారోగ్యానికి దారితీస్తూ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ విచార్వి భాగు రాష్ట్ర కో-ఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్, సీనియర్ నాయకులు గాజుల పోతన్న, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్, సహకార సంఘం డైరెక్టర్ ఎల్. పోశెట్టి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్, బీసీ సెల్ చైర్మన్ జంగాల భోజన్న, కసిర పోతన్న, మాజీ సర్పంచులు రాందాస్, బాబురావు, అమృతరావ్, చెట్లపల్లి సుధీర్ కుమార్, అనిల్, గంగాధర్, మాధవరావు, జ్ఞానేశ్వర్ తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సీడీపీవో

బోథ్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండలంలోని కౌటా(బి) గ్రామంలో రెండు, మూడు అంగన్‌వాడీ కేంద్రాలను సిడిపిఓ వినూత్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె అంగన్‌వాడీ కేంద్రంలోని రికార్డులు పరిశీలించి ప్రభుత్వపరంగా అందుతున్న వివిధ రకాల సేవలను అమలు చేస్తున్న తీరును స్థానికులకు విద్యార్థుల తల్లిదండ్రులకు అడిగి తెలుసుకున్నారు. అంతేగాక అంగన్‌వాడీ కేంద్రం ద్వారా కిషోర్ బాలికలకు గర్భిణీలకు అందుతున్న పౌష్టికాహారం అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట బ్లాక్ కోఆర్డినేటర్ శివాజీ, జూనియర్ అసిస్టెంట్ అవినాష్, అంగన్‌వాడీ కార్యకర్తలున్నారు.

కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం

బజార్ హత్నూర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న సునీల్ కుమార్‌కు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా బుధవారం అధ్యాపకులు, విద్యార్థులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డు రావడం సంతోషంగా ఉందని, దీంతో తన బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

భైంసా రూరల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : మహనీయుల అడుగుజాడల్లో నడుచుకోవాలని పలువురు వక్తలు అన్నారు. బుధవారం మండలంలోని ఇలేగాం గ్రామంలో సాహిత్య సామ్రాట్ అన్నాబావు సాఠే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్, అన్నాబావు సాఠే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నాబావు సాఠే చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్థులు, తదితరులు ఉన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

ముథోల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : ముథోల్ మండల కేంద్రంలోని షేక్ అహ్మద్ ఖురేషి అనే లబ్ధిదారుడికి రూ. 36,500లు సీఎం సహాయ నిధి చెక్కును బుధవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. చెక్కు మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నిర్మల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు అలాగే ముథోల్ మాజీ శాసన సభ్యులు జి. విఠల్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అఫ్రోజ్ ఖాన్, ఎజాజుద్దీన్, అబి, హుస్సేన్, వాక రాజహార్, ఇమ్రాన్ ఖాన్, ఫరీద్ ఖురేషి, ముజాహిద్, తదితరులు ఉన్నారు.

మాధవరావుకు ఓయూ డాక్టరేట్

తానూర్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి) : మండలంలోని జౌళ(కె) గ్రామవాసికి మంగళవారం హైదరబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టరేట్ పట్టా పొందారు. గ్రామంలో అత్యంత బీద కుటుంబమైన జాజుల్వాడ్ రోహిదాస్ గంగాబాయి దంపతుల కుమారుడు మాధవరావు మంగళవారం జరిగిన ఉస్మానియ యూనివర్సిటి 84వ వార్షికోత్సవం సందర్భంగా మంజుల్‌భగత్ కె ఉపన్యాస ఆధునిక సమాజ్ యాథార్థ అనే అంశంపై డా. సంగీతవ్యాస్ మార్గదర్శకత్వంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ డా. నారాయణల చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఆయన బడుగు బలహీన వర్గానికి చెందిన (రజక) కులంలో పీహెచ్‌డీ పట్టా పొందిన మొదటి మండల వ్యక్తి కావడం విశేషం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, అధ్యాపకులు సహచరుల, మిత్రుల సహాయంతో విజయం సాధించానని చెప్పారు. ఉస్మానియ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందడం గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయనను మిత్రబృందాలు, గ్రామస్థులు అభినందించారు.

ఖానాపూర్ వాసికి..

ఖానాపూర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : ఖానాపూర్ శాంతినగర్ కాలనీకి చెందిన కీర్తి మహేందర్‌కు పొలిటికల్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ లభించింది. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం 84వ స్నాతకోత్సవంలో గవర్నర్ విష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణన్, ఓయూ వీసీ కుమార్ మొగుళం చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నట్లు మహేందర్ తెలిపారు. 'పొలిటికల్ మొబిలైజేషన్ అండ్ లీడర్షిప్ ఆఫ్ ఓబీసీ ఇన్ తెలంగాణ' అనే అంశంలో పరిశోధన చేసినందుకు గాను తనకు డాక్టరేట్ పట్టా వచ్చినట్లు మహేందర్ పేర్కొన్నారు. మహేందర్‌ను స్థానికులు అభినందిస్తున్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

పెంబి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఇటిక్యాల్ తండా, ఇంటిక్యాల్, పెంబి తండా, తాటిగూడ గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. దాడుల్లో నలుగురిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల్ ఎక్సైజ్ ఎస్సై రంగస్వామి తెలిపిన వివరాల ప్రకారం 20 లీటర్ల నాటుసారా, 200 లీటర్ల నల్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. నాటుసారా తయారు చేసిన, అమ్మిన, రవాణా చేసిన, నల్ల బెల్లం, పట్టిక అమ్మిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నాటుసారా అమ్మిన, తయారు చేసిన వెంటనే సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్స్‌పెక్టర్ గంగారెడ్డి, నిర్మల్ ఎక్సైజ్ సబ్ ఇన్స్‌పెక్టర్ అభిషేకర్, సిబ్బంది వెంకటేష్, సాయి, రాజేందర్, రవీందర్, నిరోషా, రవి, అశ్వక్, జమీర్, విజయ పాల్గొన్నారు.

నవ భారత నిర్మాణంలో రాజీవ్ పాత్ర కీలకం


భైంసాలో పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే


దేగాంలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే


నిర్మల్‌లో పండ్ల పంపిణీ

భైంసా,ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): నవ భారత నిర్మాణంలో మరువలేని పాత్ర పోషించి రాజీవ్‌గాంధీ దేశ చరిత్రలో చిరస్మరణీయ ప్రధానిగా కీర్తిప్రతిష్టలు పొందాడని ముథోల్ మాజీ ఎమ్మెల్యేలు బోస్లే నారాయణరావ్ పాటిల్, జి.విఠల్ రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని భైంసాలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాటిల్, దేగాం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దేశం పురోభివృద్ధి సాధించడంలో రాజీవ్ కీలక పాత్ర పోషించాడని గుర్తుచేశారు. భైంసాలో నిర్వహించిన జయంతి వేడుకల్లో భైంసా ఆత్మ కమిటీ చైర్మెన్ సిద్దం వివేక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే, బెజ్జంకి ముత్యం రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు. దేగాంలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఫారుఖ్ అహ్మద్ పాల్గొన్నారు.

నిర్మల్ రూరల్ : ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసినట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ భీమ్ రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సమర సింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ వాజిద్ అహ్మద్ ఖాన్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అర్షద్, దేవరకోట చైర్మెన్ కొండా శ్రీనివాస్ పాల్గొన్నారు.

కడెం : కాంగ్రెస్ పార్టీ కడెం మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా నాయకులు టి.శంకర్, మండల నాయకులు మహమ్మద్ సలీం, అబ్దుల్ రహీం, మాజీసర్పంచ్ బొడ్డుగంగన్న, రాజేశ్వర్, భూమేష్, పాల్గొన్నారు.

ఖానాపూర్ : మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ తోట సత్యం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజీద్, పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప సత్యనారాయణ రెడ్డి, మాజీమున్సిపల్ చైర్మన్లు రాజుర సత్యం, అంకం రాజేందర్, నాయకులు సంతోష్, షౌకత్ పాషా పాల్గొన్నారు.


కడెంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


ఖానాపూర్‌లో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

రైతులను ఆదుకునేందుకు చర్యలు

భైంసా, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా పంటలు దెబ్బతిని కష్టనష్టాలపాలైన రైతాంగాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకునేందుకు చర్యలు చేపడుతామని ముథోల్ మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం భైంసా మండలంలోని దేగాం గ్రామంలో లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇక్కడి ప్రాంతంలో అధిక వర్షాలతో కలిగిన అన్నీ రకాల నష్టాలను జిల్లా ఇంఛార్జీ మంత్రివర్యులు జూపల్లి దృష్టికి తీసుకవెళ్లినట్లుగా పేర్కొన్నారు. ఇందుకు స్పందించిన మంత్రి నష్ట వివరాల కోసం సర్వే నిర్వహించేందుకు గాను సంబంధిత శాఖాధికారులకు ఆదేశించారని తెలిపారు. సర్వే నివేదికలు అందిన తదుపరి ప్రభుత్వం పరిహారం అందించే ఆదుకునే విషయంలో నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలవాసులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను , ఎల్‌వోసీ చెక్కులను బాధిత కుటుంబీకులకు అందచేశారు. ఇందులో ఆయా ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అండగా సీఎం సహాయ నిధి

● ముథోల్ ఎమ్మెల్యే రామారావ్ పాటిల్

భైంసా, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): అనారోగ్య కారణాలతో ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్సలు నిర్వహింపచేసుకున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం బాసటగా నిలుస్తోందని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ పేర్కొన్నారు. బుధవారం భైంసాలోని క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలవాసులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా మంజూరైన ఆర్థిక సాయపు చెక్కులను అందచేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. బాధిత కుటుంబాల ఆర్థిక ఇబ్బందులను తొలగించేందుకు గాను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తోడ్పాటునిస్తున్నామని వెల్లడించారు. ఇందులో భైంసా మండల బీజేపీ అధ్యక్షులు సిరం సుష్మారెడ్డి, జిల్లా ప్రతినిధులు సాంఘ్వీ రమేష్, భీమినేని శంకర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

లారీ బోల్తా, డ్రైవర్‌కు గాయాలు

నర్సాపూర్(జి), ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : మహారాష్ట్ర నుంచి వైజాగ్ వైపు వెళ్తున్న ఒక లారీ చాక్‌పల్లి సమీపంలోని పెద్ద మోర్ల వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటన ఉదయం 6 గంటల సమయంలో జరిగినట్లు స్థానికులు తెలిపారు. వర్షం కారణంగానే లారీ అదుపు తప్పిందని వారు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం అతడిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై స్థానిక ఎస్సై గణేష్ స్పందించారు. ఇప్పటి వరకు దీనిపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని, డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా తెలిసిందని చెప్పారు. లారీలో ఉన్న వస్తువులు, లారీలో పౌల్ట్రీ ఫార్మ్‌కు సంబంధించిన దాణా సంచులు ఉన్నట్లు గుర్తించారు. ట్రాఫిక్ క్లియర్ చేసి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ పోలీసులు వెంటనే చర్యలు తీసుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

పెన్షన్ విధానం రద్దు కోసం 1న మహాధర్నా

భైంసా, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో యూనియన్ ఆధ్వర్యంలో వచ్చే నెల 1న హైదరాబాద్‌లో మహాధర్నా చేపడుతున్నట్లుగా పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ రమణరావ్ వెల్లడించారు. బుధవారం భైంసాలోని పీఆర్‌టీయూ భవన్‌లో యూనియన్ ప్రతినిధులతో కలిసి మహాధర్నా పోస్టర్లను విడుదల చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పాత పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కర్షకలోకాన్ని కాపాడాలి : ఏఐయూకేఎస్

ఖానాపూర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : కార్పొరేట్ శక్తుల నుంచి కర్షకలోకాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఏఐయూకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలోని అడవి సారంగాపూర్ గ్రామంలో ఏఐయూకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అంకుష్ రావు అధ్యక్షతన నిర్వహించిన ఏఐయూకేఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మొదటి మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అంతకు ముందు ఏఐయూకేఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నంది రామయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ... అఖిల భారత ఐక్యరాజ్య సంఘం అనేది గత 50 ఏళ్ల క్రితమే ఏర్పడిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం పేరుతో ఎన్నో రైతాంగ ఉద్యమాల్లో చురుగ్గా పని చేసిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) నాయకులు ఎం. అంకుష్ రావు, జక్కుల రాజన్న, అడ్డకట్ట శంకర్, కుంచపు ఎల్లయ్య, గోరేభాయ్, సుదర్శన్, మహేందర్, చాంద్ పాషా, కుర్మ రాజన్న, మచ్చ శ్రీనివాస్, భీమ్ రావు, లింగు, గోనె లచ్చన్న, సంజీవ్, రాజేశ్వర్ సహా పలువురు రైతులు పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

నిర్మల్ రూరల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి) : గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని రూరల్ సీఐ కృష్ణ అన్నారు. మండలంలోని మంజులాపూర్ గ్రామంలో బుధవారం గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు మొదట ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకొని పోలీస్ వారికి సమాచారం అందించాలని తెలిపారు. మండపాల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టం వాడరాదని, నిమజ్జనం వేళ డీజేల వినియోగాన్ని నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై లింబాద్రి, గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


సర్వాయి పాపన్న జయంతి

కుబీర్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం కుబీర్‌లో బుధవారం సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల గౌడ సంఘం అధ్యక్షులు చేపూరి కనకగౌడ్ సర్వాయిపాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాటట్లాడుతూ.. సర్వాయి పాపన్నగౌడ్ తెగువను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొండా కిష్టగౌడ్, సిర్పెల్లి జి మహేందర్ గౌడ్, సీహెచ్ కిష్టగౌడ్, ఎన్ శంకర్‌గౌడ్, కె. సతీశ్‌గౌడ్, నరేష్‌గౌడ్, దేవెంధర్‌గౌడ్, రమేశ్‌గౌడ్, మహేశ్ తదితరులున్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి

● వైద్యాధికారి డాక్టర్ కమలేష్

భైంసా, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల మూలంగా వ్యాపించే సీజనల్ వ్యాధులపై అవగాహన పెంపొందించుకోవాలని భైంసా బస్తీ దవాఖాన వైద్యాధికారి డా. కమలేష్ సూచించారు. బుధవారం భైంసాలోని ఏపీనగర్ పాఠశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వానల జోరు కొనసాగుతున్న నేపథ్యంలో వ్యాధుల ప్రభావం ఉండనుందని తెలిపారు. ప్రస్తుత సీజన్‌లో వ్యాపించే వ్యాధులు, వాటి నివారణ చర్యలు, వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలను వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. కాచి చల్లార్చి వడపోసిన నీరు తాగడం ఎంతో ప్రయోజనకరమన్నారు. సీజన్ ముగిసే వరకు బయటి ఆహార పదార్థాలను తినకపోవడం శ్రేయస్కరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏపీ నగర్ పరిధిలో నిర్వహించిన వైద్య శిబిరంలో వంద మందికి పైగా రోగులకు చికిత్సలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఇందులో హెచ్ఈవో కలీమోద్దీన్, హెల్త్ అసిస్టెంట్ నరేష్, ఆరోగ్య కార్యకర్త విజయలక్ష్మీ,ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



బోథ్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన రోగులు



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులు

వణికిస్తున్న వైరల్ జ్వరాలు

● వాతావరణంలో మార్పులతో చుట్టుముడుతున్న రోగాలు
● కిక్కిరిసి పోతున్న ప్రైవేట్ ఆస్పత్రులు

బోథ్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలో వైరల్ జ్వరాల వ్యాప్తి రోజురోజుకూ తీవ్రమవుతోందంటున్నారు. ప్రస్తుతం వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో పాటు వర్షాలు ఏకధాటిగా కురుస్తుండడంతో మండలంలోని ఆయా గ్రామాల్లో వ్యాధులు చుట్టు ముడుతున్నాయి. ప్రతీ ఇంట్లో జలుబుతో పాటు వైరల్ జ్వరాలు, దగ్గుతో బాధపడుతున్నారు. దీంతో వ్యాధుల తీవ్రత అధికంగా పెరిగే ఆస్కారం ఉందంటున్నారు.

● బ్లీచింగ్ పౌడర్ జాడ లేదు

మండలంలో వర్షాకాలం ప్రారంభమైన నాటి నుంచి బ్లీచింగ్ పౌడర్ సరఫరా సరిగా లేకపోవడంతో బ్లీచింగ్ చేయలేదన్న విమర్శలు వస్తున్నాయి. దీంతో పారిశుధ్య పనులు అస్తవ్యస్తంగా మారాయంటున్నారు. అంతేకాకుండా మరోవైపు పల్లెల్లో దోమల నివారణకు ప్రతీ ఏడాది ఫాగింగ్ మిషన్‌తో దోమల నివారణ మందును పిసికారి చేసే వారని.. అయితే ఈ ఏడాది ఇంతవరకు ఈ కార్యక్రమాలను చేపట్టకపోవడంతో జ్వరాల తీవ్రత పెరుగుతోందని స్థానికులు వాపోతున్నారు. మరోవైపు దోమల బెడద తీవ్రం కావడంతో రాత్రిపూట తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

● చేతిలో సిల్లిగవ్వలేని కార్యదర్శులు

గ్రామంలో ప్రతీ పనిని పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులు ఆదేశాలు ఇస్తున్నారు తప్ప.. పనులకు సంబంధించిన నిధులు ఇవ్వకపోవడంతో ఆయా గ్రామాల కార్యదర్శులు అప్పుల పాలవుతున్నారు. మరోవైపు ప్రతీ పనిని గ్రామ కార్యదర్శుల నెత్తిన పెట్టడం తో విధి లేక పనులు పూర్తి చేసేందుకు అప్పులు చేయాల్సి వస్తుందంటున్నారు. దీంతో ప్రభుత్వం చెప్పిన పనులన్నీ పూర్తి చేస్తున్నారు. అయితే ఈ వర్షాకాలంలో దోమల నివారణతో పాటు ఇతరత్రా పనులను పూర్తి చేయడం తలకు మించిన భారంగా మారిందని ఆయా గ్రామాల కార్యదర్శులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం పరిస్థితిల్లో మండలంలోని ఆయా గ్రామాలలో పారిశుధ్య లోపం ఉండడం వల్ల విష జ్వరాల తీవ్రత మరింత పెరిగే ఆస్కారం ఉందంటున్నారు.

రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు.. వాహనదారులకు తప్పని తిప్పలు

● పెంబి తండా నుంచి పుల్గంపాండ్రి వరకు దట్టమైన పొదలు
● అయినా.. పట్టించుకోని అధికారులు

పెంబి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెంబి తండా నుంచి పుల్గంపాండ్రి వెళ్లే మార్గంలో దట్టమైన ముళ్ల పొదలు విస్తరించాయి. ఈ ముళ్ల పొదల వల్ల తరచూ ప్రమాదాలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు వాహనాలు ఎదురుగా వస్తే వెళ్లడానికి దారి లేకుండా ముళ్ల పొదలు పెరగడంతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు ఎనిమిది కిలోమీటర్ల దూరం రోడ్డుకు ఇరువైపులా దట్టమైన ముళ్ల పొదలు పెరగడంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు ఒకదానికొకటి దాటడం కష్టంగా మారింది. రాత్రి పూట రోడ్డు సరిగ్గా కనిపించకపోవడంతో ముళ్లపొదల్లో వాహనదారులు పడుతూ ప్రమాదం జరుగుతుంది. ఎదురుగా కారు వచ్చినా.. దారి ఇవ్వలేని పరిస్థితులు ఉండడంతో ఒక్కొక్కసారి వాహనదారులు గొడవలకు దిగుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలను తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్ల పొదలు



పార్డీ (బి)లోని ఆశ్రమ పాఠశాల తనిఖీ చేస్తున్న తహసీల్దార్, ప్రత్యేక అధికారులు

సోనాలలో మధ్యాహ్న భోజనం అమలు తీరు పరిశీలన

బోథ్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): సోనాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు తీరును స్థానిక తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు న్యాయమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అంతేగాక పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అనంతరం పార్డీ బి గిరిజన బాలుర వాసవి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం హాస్టల్‌లో భోజనం అమలుతీరును ప్రభుత్వ పరంగా సరఫరా అవుతున్న స్టాక్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. తహసీల్దార్‌తో పాటు ప్రత్యేక అధికారి పిడి ఆత్మ రాంకిషన్, ఎంపీడీవో రాజేశ్వర్లు ఉన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

నేరడిగొండవాసికి డాక్టరేట్

నేరడిగొండ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఇస్రో చైర్మన్ డా.నారాయణ్ చేతుల మీదుగా మండల వాసి కొండా గోవర్ధన్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్‌లో జరిగిన 84వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణ్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నట్లు తెలిపారు. మండలంలోని గుత్పలా గ్రామనికి చెందిన వాడినని, ఉస్మానియాలో పొలిటికల్ సైన్స్ డిపార్టుమెంట్‌లో పొలిటికల్ పార్టిసిపేషన్ అండ్ పొలిటికల్ అవర్నెస్ ఆఫ్ గ్రాస్ రూట్ లెవెల్ లీడర్షిప్ ఇన్ ఆదిలాబాద్ డిస్ట్రిక్ట్ అనే అంశంపై ప్రొఫెసర్ నాయుడు అశోక్ గైడ్ షిప్ లో చేసిన పరిశోధన చేసినట్లు తెలిపారు. అందుకుగాను ఈ అవార్డు అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ రాష్ట్ర గవర్నర్ రాధకృష్ణన్, వైస్ ఛాన్సలర్ ప్రొ కుమార్ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీం సార్, పొలిటికల్ సైన్స్ డిపార్టుమెంట్ హెడ్ ప్రొ కృష్ణ కుమార్, ప్రొ. శ్రీలత, ప్రొ చల్లమల వెంకటేశ్వర్లు, మాజీ యూజీసీ డీన్ ప్రొ గడ్డం మల్లేశం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా గోవర్ధన్ తనను వెన్నంటి ప్రోత్సాహించిన అమ్మనాన్నలకు, కుటుంబ సభ్యులకు, కాలేజీ ప్రిన్సిపాల్‌తో పాటు తోటి అధ్యాపకులు, మిత్రులతో పాటు గ్రామస్థులకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

బసవన్నల జోడు.. వ్యవ'సాయం'లో తోడు

● నేడు ఉప్పుల పండుగ.. రేపు పొలాల అమావాస్య

దిలావర్‌పూర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): పవిత్ర శ్రావణ మాసంలో వచ్చే బహుళ అమావాస్య రోజున జరుపుకునే పొలాల పండుగ రైతులకు ఎంతో పవిత్రమైనది. అంతేకాకుండా వ్యవసాయ రంగంలో రైతులకు వెన్నంటి ఉండే కోడెద్దులను పూజించుకునే పండుగ. ఈ పండుగను రైతులు ఘనంగా జరుపుకొంటారు. అదేవిధంగా ఈ రోజున వ్యవసాయంలో నిరంతరం సహాయపడే ఎద్దులను రైతులు శివుడి వాహనమైన నందీశ్వరుడిగా భావించి పూజిస్తారు.

ఉప్పుల పండుగ...

పొలాల అమావాస్యకు ముందు రోజు రైతులు ఉప్పుల పండుగ జరుపుకొంటారు. ఈ రోజు ఎద్దులను శుభ్రంగా కడుగుతారు. వ్యవసాయ పనుల నుంచి విశ్రాంతి ఇస్తారు. ఎద్దుల నాలుకపై ఉప్పు, నూనె రాస్తారు. ఇలా చేయడం వల్ల వాటి జీర్ణ వ్యవస్థ శుభ్రమవుతుందని రైతుల నమ్మకం.

రంగు రంగులతో అలంకరణ...

పండుగ రోజున ఎద్దులను శుభ్రంగా కడిగి, వాటి కొమ్ములకు రంగులు పూస్తారు. గంటలు, గజ్జెలు, రంగు రంగుల దుస్తువులతో అలంకరిస్తారు. అందంగా అలంకరించిన ఎద్దులతో రైతులంతా ఊరేగింపుగా వెళ్లి గ్రామంలోని హనుమాన్ మందిరాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు.

చెరువు మట్టితో ఎద్దుల ప్రతిమల తయారీ

పొలాల అమావాస్య రోజున రైతులు ఉదయాన్నే చెరువులకు వెళ్లి మట్టిని తీసుకువస్తారు. మట్టితో ఎద్దుల ప్రతిమలను తయారు చేసి పీటలు వేసి ప్రతిమలను ఉంచి ప్రత్యేక పూజలు చేస్తారు. అదేవిధంగా పిండి వంటలను నైవేద్యంగా పెడతారు. అనంతరం ఎద్దులకు పిండి వంటలను తినిపిస్తారు. ఈ పండుగ ద్వారా రైతులు తమ కష్టాల్లో పాలు పంచుకుంటున్న ఎద్దులకు కృతజ్ఞతలు తెలియజేస్తారు. ఈ పండుగను రైతులు పవిత్రమైన పండుగగా భావిస్తారు.





పొలాల అమావాస్య పండుగ రోజు ఎద్దుల అలంకరణ (ఫైల్)

నిత్యం పారిశుధ్యం పనులను నిర్వహించాలి

● మండల ప్రత్యేక అధికారి రాంకిషన్

బోథ్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): గ్రామాలలో పారిశుధ్యం పనులతో పాటు ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి తగు నివేదిక ఇవ్వాలని సోనాల మండల ప్రత్యేక అధికారి ఆత్మ పీడీ రాంకిషన్ సూచించారు. బుధవారం సోనాల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంగా గ్రామాలలో ప్రతిరోజు పారిశుధ్యం పనులను నిర్వహించాలన్నారు. అంతేగాక ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని వ్యవసాయ శాఖ అధికారులతో పాటు గ్రామాల్లో కార్యదర్శులు సర్వే నిర్వహించాలన్నారు. గతంలో వారానికి ఒకరోజు సానిటేషన్ ఉండేదని అయితే ఇప్పటి నుంచి ప్రతీరోజు పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టాలని కార్యాలు సూచించారు. ఇప్పటికే సోలార్ ప్లాంట్ల ఏర్పాట్లపై తగు నివేదిక సిద్ధం చేశామని తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ పేర్కొన్నారు. ఎంపీడీవో రాజేశ్వర్ మాట్లాడుతూ గ్రామాలకు కార్యదర్శి అన్నింటికీ ప్రధానమనే విషయాన్ని మరిచిపోవద్దని, వారే గ్రామ అభివృద్ధిలో ప్రధానపాత్ర అని పేర్కొన్నారు. ఇందులో గ్రామాల కార్యదర్శులు, ఏఈవోలు పాల్గొన్నారు.



సోనాలలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి రాంకిషన్

ఎరువుల కేంద్రాల్లో తనిఖీలు

భైంసా, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): భైంసాలోని ఎరువుల విక్రయ కేంద్రాల్లో బుధవారం సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ అవినాష్ కుమార్‌లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాయంత్రం వేళలో ఇద్దరు ఉన్నతాధికారులు సంయుక్తంగా వ్యవసాయాధికారులతో కలిసి తనిఖీలు చేపట్టారు. ఆయా కేంద్రాల్లో ఎరువుల సరఫరా, విక్రయాల ప్రక్రియను పర్యవేక్షించారు. అమ్మకాల వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సరఫరా అయిన ఎరువులు, జరిగిన విక్రయాలు, నిల్వలకు సంబంధిందించిన రికార్డులను పరిశీలించారు. గోడౌన్‌లలోని నిల్వలను రికార్డులతో పోల్చి చూసారు. భైంసా ఏడీఏ వీణా, వ్యవసాయధికారి గణేష్‌లు ఎరువులకు సంబంధించిన పూర్తి వివరాలను సబ్ కలెక్టర్, ఏఎస్పీలకు తెలిపారు.

'రైతులకు కన్నీటి కష్టం తీరనిది'

తలమడుగు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): చేతికి వచ్చే సమయంలో పంట కళ్ల ముందరే నీటిలో కొట్టుకుపోవడం రైతుల కన్నీటి కష్టంలో తీరనిదని సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తలమడుగు మండలంలోని డోర్లి గ్రామానికి చెందిన జాలారపు రాములు, జాలారపు రామక్కలకు చెందిన ఇళ్లు కూలిపోవడంతో వాటిని ఆయన పరిశీలించారు. అనంతరం వారికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఆ తర్వాత రుయ్యాడి గ్రామానికి చెందిన గోక శ్రీనివాస రెడ్డి, కుమ్మరి దయాకర్‌లకు చెందిన పంటపొలాలు నీట మునిగిపోవడంతో వాటిని పరిశీలించిన వారికి మనోధైర్యాన్ని అందించారు. ప్రభుత్వపరంగా రైతులకు నష్టపరిహారం అందే విధంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. అంతేకాకుండా భారీ వర్షాల కారణంగా ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ముంపు బాధితులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఆయన వెంట వెంకన్న, కాటిపిల్లి శ్రీనివాస్ రెడ్డి, నల పద్మాకర్ రెడ్డి, లోక విష్ణువర్ధన్ రెడ్డి, ఎల్మాల పోచన్న, గోక శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి మహేందర్, కరుణాకర్, కుమ్మరి భూమన్న నక్క రాజు, రాకేష్, సతీష్ రెడ్డి, విపుల్, గుండ్ల దేవన్న, తలకొక్కుల గంగా రెడ్డి, చెర్ల పోచన్న, తదితరులు ఉన్నారు.

వర్షాకాలంలో పంటల సస్యరక్షణ

● ముథోల్ శాస్త్రవేత్తలు డాక్టర్ కార్తీక్, డా. దినేష్

ముథోల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కురుస్తున్న వరుస వర్షాల కారణంగా ప్రస్తుతం పంటల సంరక్షణకు చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి ముథోల్ వ్యవసాయ పరిశోధన స్థానం, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కార్తీక్, డా. దినేష్ వివరించారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో పొలం నుండి మురుగు నీటిని తీసి వేయాలని, రాబోయే రోజుల్లో అక్కడక్కడ భారీ వర్షాలు, అనేక చోట్ల తేలికపాటి నుండి మోస్తారు ఉన్నందున పంట పొలంలో మురుగు కాలువలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనేక చోట్ల తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మందులను పిచికారీ చేయడం, ఎరువులు వేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్ష సూచన ఉన్నందున రైతులు విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండాలని తెలిపారు. రైతులు చెట్ల కింద నిలవ రాదని, పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల కింద ఉంచరాదని పేర్కొన్నారు.

భారీ నుండి అతి భారీ వర్ష సూచన ఉన్నందున రైతులు వరినాట్లు నేరుగా లేదా దమ్ము చేసుకొని విత్తుకోవడం తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలన్నారు. పత్తి ప్రస్తుతం పంట శాఖ నుండి పూత, పిందే, కాయ అభివృద్ధి చెందే దశలో ఉందని, మురుగు నీటిని పొలం నుంచి తీసి వేయాలన్నారు. ప్రస్తుతం మొక్కజొన్న పంట శాకీ దశ నుండి కంకి, గింజ అభివృద్ధి చెందిన దశలో ఉందని, శాకీ దశలో ఎక్కువ నీటిని తట్టుకోలేదని, పొలం నుండి నీటిని వెంటనే తీసి వేయాలన్నారు. కంది, సోయాచిక్కుడు, కూరగాయల్లో తెగులు గమనిస్తే స్థానిక పరిస్థితులకు అనుగుణంగా మందులు పిచికారీ చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.



సోయా పంట




వరి పంట



మొక్కజొన్న పంట

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.3, కనిష్ఠం 24.2



ఆదిలాబాద్
జిల్లా వార్తలు
5
గురువారం 21 ఆగస్టు 2025

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి : రూరల్ సీఐ

తలమడుగు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): నవరాత్రుల సందర్భంగా ప్రతిష్ఠించనున్న గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదిలాబాద్ రూరల్ సిఐ పణిందర్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో అఖిల్ మహల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ రూరల్ సిఐ ఆధ్వర్యంలో మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పండుగలను శాంతి సామరస్యాలతో జరుపుకోవాలని అన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా డీజేలు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్సై రాధిక, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కేబుల్ ఆపరేటర్లతో సమావేశమైన ఎస్ఈ

అవసరం లేని కేబుల్ లైన్లను తొలగించండి

- విద్యుత్ శాఖ ఎస్ఈ జేఆర్ చౌహాన్

ఆదిలాబాద్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): జిల్లాలో విద్యుత్ స్తంబాలకు కట్టి ఉంచిన అవసరం లేని కేబుల్ లైన్లను వెంటనే తొలగించాలని విద్యుత్ శాఖ ఎస్ఈ జేఆర్ చౌహాన్ అన్నారు. బుధవారం ఎస్ఈ కార్యాలయంలో ఇంటర్నెట్ కేబుల్ ఆపరేటర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అన్ని రకాల కేబుల్స్‌ను ఒకే బంచ్‌లో అమర్చేలా చూడాలన్నారు. ఇప్పటికే వినియోగంలో లేని కేబుల్స్‌ను వెంటనే తొలగించాలని సూచించారు. విద్యుత్ మరమ్మతుల సమయంలో కేబుల్ వైర్లతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. దీనికి ఇంటర్నెట్ కేబుల్ ఆపరేటర్లు సానుకూలంగా స్పందించారు. వెంటనే ఉపయోగంలో లేని కేబుల్ వైర్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులతో కలిసి జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేస్తామని కేబుల్ ఆపరేటర్ సూచించారు.

సోనాలలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి : సంస్థ జిల్లా చైర్మన్

బోథ్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): చదువులో రాణించి వివిధ ఉద్యోగాల్లో స్థిరపడ్డ ఉద్యోగుల ఖిల్లా ఆయన సోనాల మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య పేర్కొన్నారు. బుధవారం సోనాల మండల కేంద్రంలో ఏఐసీసీ విచారణ కోఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనాలలో గ్రంథాలయ నిర్మాణానికి స్థలం ఉందని గ్రామస్తులు తెలపడంతో తాను గ్రంథాలయ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానన్నారు. పేద విద్యార్థులకు ఎంతగానో ఉపకరించే విధంగా గ్రంథాలయాన్ని తీర్చిదిద్దుతానన్నారు. ఎంపీడీవో రాజేశ్వర్, ఆర్ఐ శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల పోతన్న, బత్తుల రమేష్, తదితరులు పాల్గొన్నారు

2025-27 కొత్త మద్యం పాలసీని.. అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఏ-4 లిక్కర్‌షాపుల లైసెన్సుల జారీకి ప్రభుత్వం బుధవారం ప్రత్యేకంగా నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీంతో వైన్‌షాపుల టెండర్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇదివరకే కొనసాగుతున్న 2023-25 మద్యం పాలసీ నవంబరు 30, 2025తో ముగిసి పోనుంది. ఆ లోపు దరఖాస్తులు, టెండర్‌లు, లక్కీడ్రా ప్రక్రియను పూర్తి చేసేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు సిద్ధమవుతున్నారు. జిల్లాలో మొత్తం 40 మద్యం షాపులు ఉండగా.. ఇందులో 31 మైదాన ప్రాంతంలో, 9 ఏజెన్సీ పరిధిలో ఉన్నాయి. ఇందులో ఆదిలాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 18 దుకాణాలు, ఇచ్చోడ స్టేషన్ పరిధిలో 13, ఉట్నూర్ స్టేషన్ పరిధిలో 9 దుకాణాలు ఉన్నట్లు సంబంధిత శాఖ అధికారులు పేర్కొంటున్నారు.



- వైన్‌షాపులో విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన మద్యం బాటిళ్లు

మద్యం టెండర్లకు.. వేళాయే..

...లిక్కర్ షాపులకు నోటిఫికేషన్

త్వరలో దరఖాస్తు తేదీలను ఖరారు చేస్తాం
: విజయేందర్, సీఐ, ఎక్సైజ్ శాఖ, ఆదిలాబాద్



ప్రభుత్వం ఏ-4 మద్యం దుకాణాల లైసెన్స్‌ల జారీకి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దరఖాస్తులు, టెండర్లు, లక్కీ డ్రా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. రెండు, మూడు రోజుల్లోనే దరఖాస్తుల తేదీలను ప్రభుత్వం ఖరారు చేస్తుంది. ఈసారి దరఖాస్తు ఫీజుగా రూ.3 లక్షలుగా నిర్ణయించడం జరిగింది. ఒక వ్యక్తి ఎన్ని షాపులకైనా దరఖాస్తు చేసుకోవచ్చు. కానీ ప్రతీ దరఖాస్తుకు రూ.3 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది.

ఆదిలాబాద్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈసారి కూడా లిక్కర్ వ్యాపారులు మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు. కొంత మంది వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు చేసేందుకు సిద్ధమవుతున్నారు. అయితే ఒక వ్యక్తి ఎన్ని మద్యం షాపులకైనా దరఖాస్తు చేసుకునేలా వెసులుబాటు ఉంటుంది. అయితే త్వరలోనే దరఖాస్తుల ప్రక్రియ తో పాటు టెండర్లు, లక్కీడ్రా నిర్వహించేందుకు తేదీలను ఖరారు చేసే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నా రు.

దరఖాస్తు ఫీజు రూ.3 లక్షలు

2025-27 మద్యం పాలసీలో భాగంగా టెండర్ల దరఖాస్తు ఫీజును రూ.3 లక్షలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గతంలో 2023-25 మద్యం పాలసీలో లైసెన్సు ఫీజుగా రూ.2 లక్షలను వసూలు చేశారు. ఈసారి మరో లక్ష రూపాయలను పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అలాగే జనాభా ప్రాతిపదికన లైసెన్స్ ఫీజును నిర్ణయించారు. ఐదు వేల జనాభా వరకు రూ.50 లక్షలు, ఐదు వేల నుంచి 50 వేల జనాభా ఉన్న షాపులకు రూ.55 లక్షలు, 50 వేల నుంచి లక్ష వరకు రూ.60 లక్షలు, లక్ష నుంచి ఐదు లక్షల జనాభా వరకు రూ.65 లక్షలు, ఐదు లక్షల నుంచి 20 లక్షల వరకు రూ.85 లక్షలు, 20 లక్షలకు పైబడి జనాభా ఉన్న మద్యం షాపులకు రూ.కోటీ 10లక్షలు లైసెన్స్ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. అయితే దరఖాస్తు చేసుకునేందుకు 21ఏళ్లు నిండిన వారు మాత్రమే అర్హులని అధికారులు చెబుతున్నారు.



నవంబరు 30 చివరి గడువు

ఇప్పటికే మద్యం దుకాణాలను దక్కించుకున్న వ్యాపారులకు నవంబరు 30, 2025ను చివరి గడువుగా విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. 3 మాసాల్లోగా టెండర్, లక్కీ డ్రా ప్రక్రియను పూర్తి చేసి కొత్తగా ఏ-4 మద్యం దుకాణాలను దక్కించుకున్న వారికి లైసెన్స్‌లను జారీ చేస్తారు. ఆ తర్వాత డిసెంబరు 1 నుంచి మద్యం విక్రయాలకు అనుమతిస్తారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా

(తరువాయి 6వ పేజీలో....)

- 2025-27 మద్యం దుకాణాల లైసెన్స్‌ల జారీకి అధికారుల కసరత్తు
- త్వరలోనే టెండర్, లక్కీడ్రా తేదీలను ఖరారు చేయనున్న ప్రభుత్వం
- ఈసారి దరఖాస్తు ఫీజును రూ.3 లక్షలకు పెంచుతూ నిర్ణయం
- డిసెంబరు 1 నుంచి అమలులోకి రానున్న కొత్త మద్యం పాలసీ
- మళ్లీ యధావిధిగా మద్యం షాపుల రిజర్వేషన్లు కొనసాగింపు
- జిల్లాలో టెండర్లు వేసేందుకు సిద్ధమవుతున్న లిక్కర్ వ్యాపారులు

అప్పుల బాధ తాళలేక రైతు బలవన్మరణం

నేరేడిగొండ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ భరించలేక రైతు ఆత్మహత్య చేసున్న సంఘటన మండలంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ ఇమ్రాన్ వివరాల ప్రకారం.. మండలంలోని కుమారి గ్రామానికి చెందిన పోతగంటి లస్మన్న(37) ఖరీఫ్‌లో పంటలకు చేసిన అప్పులతో సతమతమయ్యాడు. గత మూడేళ్ల కితం విదేశాలకు ఉపాధికోసం వెళ్లి వచ్చాడు. తన సొంత భూమితో పాటు నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. నాలుగు ఐదు రోజులుగా కురిసిన భారీ వర్షలతో పంట నీట మునగడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఆందోళనకు గురయ్యాడు. మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని మృతి చెందాడు. భార్య పోతగంటి సుమలత ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఇమ్రాన్ తెలిపారు. కాగా మృతుడికి భార్యతో పాటు కొడుకు, కూతురు ఉన్నారు.

ముగిసిన సప్తాహం

బోథ్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని పొచ్చెర గ్రామంలో గత 15 రోజులుగా చేపట్టిన సప్తహం బుధవారంతో ముగిసింది. మూడు బృందాలుగా ఏర్పడిన భక్తులు పగలు, రాత్రి భజన కార్యక్రమాలను కొనసాగించారు. చివరి రోజున గ్రామంలో ఊరేగింపు నిర్వహించి ప్రసాదాన్ని పంచారు.

నూతన కార్యవర్గం

ఉట్నూర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ డివిజన్ పదవి విరమణ పొందిన ఉద్యోగుల సంఘం ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. అధ్యక్షులుగా మొహమ్మద్ అబ్దుల్ షరీఫ్ ఉద్దీన్ ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శి పదవికి జరిగిన పోటీలో రెండోసారి కట్ట లక్ష్మణచారి ఎన్నికయ్యారు. కోశాధికారిగా లక్ష్మికాంత్, అసోసియేటెడ్ అధ్యక్షుడిగా దామెర కనకరావు, ఉపాధ్యక్షులు గా జనార్ధన్, మసూద్‌ఆలీ, కార్యదర్శిగా శేఖ్‌మాలిక్, శ్యామ్‌రావు, తదితరులు ఎన్నికయ్యారు.

సర్వేను పకడ్బందీగా చేపట్టండి

తలమడుగు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన బాధితుల వివరాలను పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ రాజమోహన్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో. నిర్వహించిన అధికారుల సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతుల వివరాలు, అదేవిధంగా ఇల్లు కూలిపోయిననా లబ్ధిదారుల వివరాలు, రోడ్ల వివరాలు తదితర పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అదేవిధంగా భారీ వర్షాల కారణంగా మండల వాసులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముఖ్యంగా భారీ వర్షాలతో గ్రామాల్లో పలు అంటువ్యాధులు సోకే అవకాశం ఉన్నందున ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. లో లెవెల్ వంతెనల వద్ద ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గ్రామాల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారి గజానంద్, ఎంపీడీవో శంకర్, పీఆర్‌ఏఈ ఈ నారాయణ, ఐకెపి ఎపిఎం చంద్రశేఖర్, పంచాయతీ సెక్రెటరి, రెవెన్యూ అధికారులు తదితరులున్నారు.

టీచర్లకు పెన్షన్ ఇవ్వాలి : బండి

ఉట్నూర్, ఆగస్టు20 (ఆంధ్రజ్యోతి): ముప్పై సంవత్సరాల పాటు సేవ చేసి పదవి విరమణ పొందిన తర్వాత ప్రభుత్వ ఉపాధ్యాయులకు కనీసం పెన్షన్ లేక పోవడం విచారకరమని పీఆర్టీయూ నాయకులు బండి విజయ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజీయ నాయకులు కేవలం ఐదు సంవత్సరాల కాలం పని చేస్తే వారికి సకల సౌకర్యాలు వర్తిస్తాయని అటువంటిది కొన్ని దశాబ్దాల పాటు సర్వీసు ఉపయోగించుకుని పెన్షన్ లేదనడం మంచిది కాదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగికి పెన్షన్ పథకం ఉండాలని పీఆర్టీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద గల ధర్నాచౌక్‌లో ఒక రోజు నిరసన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర వాఖ నిర్ణయించిందన్నారు. ఈ నెలలో నిర్వహించే ధర్నాకు సీపీఎస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో హైదరాబాద్ రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెందూర్‌బండు, ఆడే జవీందర్, భీంరావ్, బాదు, జగదీశ్, రవి, సునిత, విశాఖ, కవిత తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయిస్తే చర్యలు

- కలెక్టర్ రాజర్షి షా
- ఉట్నూర్ సబ్ కలెక్టర్ మార్మాట్‌తో కలిసి ఇంద్రవెల్లిలో పలు విత్తనాలు, ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు



ఫర్టిలైజర్ షాపులో తనిఖీ చేస్తున్న కలెక్టర్ రాజర్షిషా

ఇంద్రవెల్లి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మార్మాట్‌తో కలిసి పలు విత్తనాలు, ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాల డీలర్లు, దళారులు విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. విత్తనాల నిలువలు, ధరల పట్టికలను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. ఆయా దుకాణాల్లో విత్తనాలు కొనుగోలు చేసిన రైతులను విత్తన ధరలపై అడిగి తెలుసుకున్నారు. విత్తనాల బ్యాగులను, రశీదులను పరిశీలించారు. విత్తనాలు నాటిన తరువాత బ్యాగులను, రశీదులను భద్రపర్చుకోవాలని రైతులకు సూచించారు. దళారులు, డీలర్లు విత్తనాలను ఎక్కువధరకు విక్రయించినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి రాథోడ్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ముంపు గ్రామాన్ని సందర్శించిన జడ్పీ సీఈవో

- సమస్యలను ఏకరువు పెట్టిన దేగామ గ్రామస్థులు

బజార్‌హత్నూర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముంపు గ్రామమైన దేగామ గ్రామాన్ని బుధవారం జెడ్పి సీఈవో సందర్శించారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో గ్రామంలో నెలకొన్న సమస్యలు, వరద పరిస్థితులను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. దేగామ పూర్తి గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించి తమకు పునరావాసం కల్పించాలని ముక్తకంఠంతో గ్రామస్తులు తెలియజేశారు. గ్రామంలో రీ సర్వే చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. గత కొన్ని రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు ఇళ్లలో వరద నీరు చేరి నిత్యవసర సరుకులు తడిసి ముద్దయ్యాయని ఆవేదన వెళ్లగక్కారు. ఇళ్లలో పాములు వచ్చి చేరడంతో గ్రామస్తులంతా భయభ్రాంతులకు లోనవుతున్నామని వివరించారు. వర్షాకాలంలో తమ పరిస్థితులు ఆగమ్య గోచరంగా మారాయని, తమకు పునరావాసం కల్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు. అందుకు జడ్పీ సీఈఓ శానుకూలంగా స్పందించి సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. వారితో ఎంపీఓ మహేందర్ రెడ్డి, నాయిబ్ తహసీల్దార్ హీరాలాల్, గిర్దవార్ నూర్ సింగ్, కార్యదర్శి అశోక్, మాజీ జడ్పీటీసీ మునేశ్వర్, నారాయణ, ఉయిక సుదర్శన్, గ్రామస్తులు ఉన్నారు.



జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డికి సమస్యలను విన్నవిస్తున్న గ్రామస్థులు





మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాథోడ్ వికాస్, హాజరైన దివ్యాంగులు

ఆలీంకో సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- గిరిజన సంక్షేమ వికాసం పాఠశాల ప్రిన్సిపాల్
- పరికరాల పంపిణీకి అర్హుల ఎంపిక

ఉట్నూర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): విద్యాశాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ సమగ్ర శిక్ష హైదరాబాద్ మరియు ఏఎల్ఐఎంసీఓ ఆధ్వర్యంలో దివ్యాంగులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఉట్నూర్ గిరిజన సంక్షేమ వికాసం పాఠశాల ప్రిన్సిపల్ రాథోడ్‌వికాస్ అన్నారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న వికాసం పాఠశాలలో జిల్లాలోని దివ్యాంగులైన చిన్నారులకు పరికరాల ఎంపిక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వికాసం పాఠశాలలో దివ్యాంగులకు విద్యుత్‌తో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. వికాసం పాఠశాలలో దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా ఉపకరణాలు అందజేయుటకు గాను గుర్తింపు మరియు నిర్ధారణ శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో వైద్యులు దివ్యాంగులను పరీక్షించి ఉపకరణాలు అవసరమైన దివ్యాంగులను గుర్తించి వారికి ఉచితంగా ఉపకరణాలను అందజేయడానికి సిఫారసు చేస్తారన్నారు. ఈ శిబిరంలో 98 మంది విద్యార్థిని విద్యార్థులు ఉపకరణాలకు అర్హత సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లావిద్యాశాఖ కార్యాలయం అధికారి తిరుపతి, డీఆర్‌డీఏ కో ఆర్డినేటర్ వసుల, ఉపాధ్యాయులు, దివ్యాంగులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి

- సీపీఎం కార్యదర్శి దర్శనాల మల్లేష్

భీంపూర్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): పిప్పల్‌కోటి రిజర్వాయర్ భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. ఆయన జిల్లా బృందంతో కలిసి బుధవారం పిప్పల్‌కోటి రిజర్వాయర్‌కు సంబంధించి పరిహారం రాని భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు న్యాయం చేయకపోతే ఉద్యమిస్తామన్నారు. అటు భూములు కోల్పోయి ఇటు పరిహారం రాక ఇంకా కొందరు అప్పులు చేసి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనే ఎకరాకు పరిహారం ఇస్తామని నిర్ణయించిన ఇంకా ఈ విషయంలో న్యాయం చేయకపోవడం విచారకరం అన్నారు. ఈ ప్రాంత రైతుల భూములకు నీళ్ళు అందించే ఉద్దేశం ఉన్న రిజర్వాయర్ మిగతా పనులను పూర్తి చేయాలన్నారు. జిల్లా సీపీఎం సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కమిటీ సభ్యులు మంజుల, అగ్గిమల్ల స్వామి, పోచన్న, అరిఫా బేగం, గంగాసాగర్, గ్రామ కార్యదర్శి ధోణి, పెళ్లి స్వామి, రైతులు నసురుద్దీన్, భూషన్నలు ఉన్నారు.

రూ.10 వేల నష్ట పరిహారం సరిపోదు

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్
- జైనథ్ మండలంలోని పలు గ్రామాల్లో నీట మునిగిన పంట పొలాల పరిశీలన

ఆదిలాబాద్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): పంటలు నీటమునిగి కష్టాల్లో ఉన్న రైతులకు రూ.10వేల పంట నష్ట పరిహారం ఏ మూలన సరిపోదంటూ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయలశంకర్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 15 నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు అన్నదాతలు అతలాకులమయ్యారని పేర్కొన్నారు.ఆదిలాబాద్ నియోజక వర్గంలో సుమారుగా 20వేల ఎకరాలలో పంట నష్టం జరిగిందన్నారు.ఇప్పటికే 80శాతం పెట్టుబడులు పెట్టిన రైతులు దిగుబడుల కోసం ఎదురు చూసే సమయంలో భారీ వర్షాలు, వరదలు ముంచెత్తడంతో అన్నదాతల ఆశలు ఆవిరయ్యాయన్నారు. ఫసల్ బీమా పథకాన్ని అమలు చేసి ఉంటే రైతులకు ఎంతోమేలు జరిగేదన్నారు.గతంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.3వేల కోట్లను కేటాయిస్తున్నట్లు ప్రకటించిన ఇప్పటి వరకు నయా పైసా విడదల చేయలేదన్నారు. పరామర్శలతో రైతు కష్టాలు తీరయని మానవతాదృక్పథంతో ప్రభుత్వం రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వెంటనే సబ్సిడీ కింద విత్తనాలను, ఎరువులను అందజేయాలని, అలాగే కోతకు గురైన పంట పొలాలను ఎన్ఆర్ఈజీఎస్ కింద చదును చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. రైతుల తరఫున ప్రభుత్వానికి రెండు చేతుల దండం పెడుతానని నష్టపోయిన రైతులందరిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందం, జోగురవి, లాలామున్నా, ఆకుల ప్రవీణ్, దినేష్ మటోలియా, సంతోష్, రాకేష్, దయాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల శంకర్



జైనథ్ మండలం పెండల్‌వాడ గ్రామంలో పంటపొలాల్ని పరిశీలిస్తూ..

- గుంట భూమి కూడా సర్వే చేయండి

జైనథ్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో భారీ వర్షాలు పెన్‌గంగా వరదల వల్ల నష్టపోయిన రైతుల పొలాల్లో గుంట భూమి వదలకుండా సర్వే నిర్వహించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జైనత్ ఉమ్మడి మండలంలోని పెండల్‌వాడ, సాంగ్వి, కౌట, బాలాపూర్, తదితర గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నీట మునిగిన సోయా పత్తి, కంది, జొన్న, తదితర పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడారు.



మావలలో నివాళులర్పిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు

రాజీవ్‌గాంధీతోనే సాంకేతిక విప్లవం

- కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి
- జిల్లావ్యాప్తంగా రాజీవ్ గాంధీ జయంతి

మరిన్ని వివరాలు 6వ పేజీలో....